



ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 09 నవంబర్ 2025 - పేజీలు 8




## సీఎం పర్యటన ఏర్పాట్లను
# పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో ఆదివారం జరగనున్న నూతన ఆసుపత్రి భవనాల ప్రారంభోత్సవము కార్యక్రమం జరగనుంది.ప కార్యక్రమాల్లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసినారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీవీఐపీ %డ% వీఐపీలు, ఇతర ప్రముఖుల ప్రవేశ ద్వారాలు, వాహనాల రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రదేశాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి పక్కా ప్రణాళికలతో అధికారులు అందరూ సమన్వయం కలిగి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే వీవీఐపీ, వీఐపీలు, ఇతర ప్రముఖుల భద్రత కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని,

వివరాలు 2లో...

# సాఫ్ట్ బాల్ క్రీడకు అండగా ఉంటా..

- దేశం లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ గా ఉండాలి
- క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన చేస్తే ఉత్తమ ఫలితాలు
- సాఫ్ట్ బాల్ లో అద్భుత అవకాశాలు
- సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కూన రవి కుమార్





**సత్తెనపల్లి,మేజర్:** న్యూస్‌బీసాఫ్ట్ బాల్ క్రీడకు అండగా ఉంటానని,నిజమైన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని,సాఫ్ట్ బాల్ క్రీడలో ఆంధ్ర ప్రదేశ్ జట్టు దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలని,అందుకు క్రీడాకారులు కష్టపడి సాధన చెయ్యాలని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలియజేశారు. శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి లయోలా ఇంజనీరింగ్ కాలేజ్ లో జరుగుతున్న 12వ సీనియర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ క్రీడకు మంచి ఆదరణ ఉందని, అవకాశాలు ఉన్నాయనీ, చాలామంది క్రీడాకారులు సాఫ్ట్ బాల్ లో మంచి ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించారని, ఈ క్రీడకు అన్ని విధాల తాను అండగా ఉంటానని ఆయన తెలియజేశారు.

**నూతన వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం..**

డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించిన సాఫ్ట్బాల్ క్రీడాకారులు అందరినీ ఘనంగా సన్మానించారు. సాఫ్ట్బాల్ క్రీడలో అవకాశాలను సద్వినియోగపరచుకొని ఉద్యోగాలు సాధించిన శివాజీ నాయక్,పృధ్వీ రాజ్,జగదీష్,లోకేష్, పర్వేజ్, రవి,యశ్వంత్,బాలకృష్ణ లకు సన్మానం చేశారు.

**హోరాహోరీగా మొదటి రోజు పోటీలు..**

సత్తెనపల్లిలో 12వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్బాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. శనివారం జరిగిన పోటీలలో క్వాటర్ ఫైనల్స్ కు గుంటూరు, అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, కృష్ణ, జట్లు అర్హత పొందాయి. ఈ కార్యక్రమంలో ఈ. వంశీకృష్ణారెడ్డి (డైరెక్టర్ లయోలా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్), కోత సత్యనారాయణ , షేక్ సిరాజుద్దీన్, పి. నరసింహారెడ్డి, పి సామంత రెడ్డి, ఏ పకీర రెడ్డి, ఏ జనార్ధన యాదవ్ మరియు వివిధ జిల్లాల సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే జూలకంటి

- ప్రజల అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు.!
- ప్రజా సమస్యల పరిష్కారానికి జవాబుదారీ వేదిక ప్రజా దర్బార్
- అధికారుల స్పందనలో అలసత్వం పాటిస్తే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**వెల్దుర్తి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శక వేదికగా ప్రజా దర్బార్ నిలుస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. "ప్రజా సమస్యలకు జవాబుదారీ వేదిక ప్రజా దర్బార్. అధికారులు ప్రజల సమస్యలపై స్పందనలో అలసత్వం చూపకూడదు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే సత్వర పరిష్కారం లభించకపోవడం వల్లే ప్రజాప్రతినిధుల వద్దకు రావాల్సిన పరిస్థితి వస్తోంది. సమస్యలు ప్రాథమిక దశలోనే పరిష్కరిస్తే ప్రజా దర్బార్ అవసరం ఉండదు" అని తెలిపారు. అదేవిధంగా "ప్రజా దర్బార్‌లో ప్రజలిచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు ఇచ్చే వినతులను కేవలం వినడం కాదు, వాటిని తక్షణమే అమలులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం" అని అన్నారు.

**ప్రజా దర్బార్‌లో 56 అర్జీలు స్వీకరణ..!**

ఈ ప్రజా దర్బార్‌లో ప్రజలు మొత్తం 56 అర్జీలు సమర్పించారు. వీటిలో అధికంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలు, భూ మాఫియా వ్యవహారాలు, స్థల వివాదాలు, కొత్త పింఛన్ల మంజూరు, రౌడీయిజం పై ఫిర్యాదులు వంటి అంశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రతి అంశాన్ని ఎమ్మెల్యే స్వయంగా సమీక్షించి, సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలు వాయిదా పడకుండా, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, వెల్దుర్తి ఎస్సై సమందర్ వలి, టిడిపి సీనియర్ నాయకులు జూలకంటి చిరంజీవి రెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, భాస్కర్ రెడ్డి, తోట వీరాంజనేయులు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.9



## సీఎం పర్యటన ఏర్పాట్లను
# పరిశీలించిన ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

వారి సంఖ్యను బట్టి సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని, సెక్టార్లలోకి వెళ్ళడానికి ఉపయోగించే మార్గాలను సూచించే విధంగా సూచిక బోర్డులను, అవసరమైన చోట భారీ కేడింగ్ ఏర్పాటు చేసుకోవాలనీ సూచించారు. వాహనాలకు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసి, వాహనాల పార్కింగ్ కి సంబంధించి సూచిక బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని, తగినంత మంది సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. వీవీఐపీ భద్రతను దృష్టిలో పెట్టుకుని జిల్లా భద్రత విభాగం వారి ద్వారా సాంకేతిక పరికరాలతో తనిఖీ నిర్వహించే విధంగా ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట భారీ కేడింగ్, స్టాపర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ బి సి ఐ అలహారి శ్రీనివాస్, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, పెదకాకాని సీఐ నారాయణ స్వామి, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో ఈ చాంప్స్ విభాగంలో స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్లు

**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ నవంబర్ 8 :** పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈ చాంప్స్ విభాగంలో స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్లు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎ జి యమ్ వి జానకి రామిరెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల లో యున్న సృజనాత్మకతను వెలికి తీయుటకు దోహద డతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది, పాఠశాల యొక్క ఆర్ ఐ హూస్సిన్ , ఈ చాంప్స్ కోఆర్డినేటర్ గౌసియా మేడమ్, స్కూల్ ప్రిన్సి పాల్ గండికోట అనంత కోడేశ్వ రరావు, ఫైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. నారాయణ స్కూల్ రీచర్చ్ డెవలప్మెంట్ హెడ్ వాణి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నైతికత పెంపొందుతుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు యోగా, కరాటే వంటి ఆటలు నిర్వహించారు.

## తత్వజ్ఞానాన్ని పామరులకు అర్ధమయ్యేలా
# రచించిన గొప్ప కవి శ్రీ కనకదాసు

- ఘనంగా శ్రీ కనకదాసు జయంతి ఉత్సవములు
- జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సాధికారత అధికారి మయూరి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** శనివారం స్థానిక రాజా గారి తోటలోని బిసి స్టడీ సర్కిల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో "భారతీయ తత్వవేత్త, సంగీతకారుడు, కవి" శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కనకదాసు చిత్ర పటానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సాధికారత అధికారి మయూరి, రాష్ట్ర గౌడ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ శైలజ, రాష్ట్ర నాయి బ్రహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధరరావు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ దేవుళ్ళ మల్లికార్జునరావు, కురుబ కుల సంక్షేమ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సాధికారత అధికారి మయూరి మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు గొప్ప భక్తుడు, ఆధునిక కవి, సామాజిక తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త అన్నారు. తత్వజ్ఞానాన్ని పామరులకు అర్ధమయ్యేలా సంగీత సాహిత్యాలతో కూర్చి అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. సంస్కర్త, హరిదాస పరంపరకు ప్రతీక అయిన శ్రీ భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వ పండగగా రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కురుబ కుల సంక్షేమ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు



మాట్లాడుతూ శ్రీ కనకదాసు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శ్రీ కనకదాసు16వ శతాబ్దపు తత్వవేత్తగా ద్వైత వేదాంత సమాజోద్ధరణకు కృషి చేసి, సాహిత్యం%-%సంగీతం ద్వారా సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి చేర్చారని కొనియాడారు. ప్రభుత్వం కురుబ కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ అధికారి భవాని, కురుబ కుల సంక్షేమ సంఘం నాయకులు లంబు రామాంజనేయులు, బుడ్డా వీరయ్య, ధనసిరి శివశంకరరావు, బుడ్డా వీరమల్లేశ్వరరావు, బక్కా శ్రీనివాసరావు, మర్రి సత్యనారాయణ, బక్కా ఉమామహేశ్వరరావు, పారె వెంకట నాగరాజు, బీసీ నాయకులు వి శ్రీనివాసరావు, గీతలక్ష్మీ, బక్కా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం డివిజన్ మహాసభ జయప్రదం చేయండి

**తెనాలి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డివిజన్ మహాసభ నవంబర్ 10 న తెనాలిలో జరుగుతుందని రైతులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. శనివారం జగడిగుంట పాలెం పెదరావూరు నేలపాడు ఐతానగర్ గ్రామాల్లో ఆయన రైతులను కలిశారు. రైతులు పండించిన పంటకు



గిట్టుబాటు ధర కాదుగదా కనీసం ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు కొనే నాధుడు లేక అన్నదాతలు అగచాట్లు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. పసుపు, పాలు, కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత నెలలో వచ్చిన తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతుల పొలాలు ఎన్యుమేరేట్ చేయకపోవడం అన్యాయం అన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా గాని దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని బాధిత పసుపు రైతులకు పూర్తి పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయకపోవడం శోచనీయం అన్నారు. గత మహాసభ నుండి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలు భవిష్యత్తు కర్తవ్యాలు నిర్దేశించుకుని నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 10వ తేదీ ఉదయం 10:30 గంటలకు తెనాలి నన్నపనేని సీతారామయ్య సరస్వతమ్మ కళ్యాణమండపంలో జరిగే సభలో రైతులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో కుర్ర వెంకటరమణ మాదల బసవ శంకర్రావు పెరుగు సుబ్బారావు దొడక సూర్యనారాయణ అత్తలూరి రమేష్ బాబు తోట రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10, 11 తేదీల్లో గుంటూరులో
# జాతీయ స్థాయి సదస్సు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరులో జాతీయ స్థాయి సదస్సు 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ తెలిపారు. గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో ఈ నెల11న జరగనున్న వాటర్ షెడ్ మహెూత్సవ్ ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలపల్లి కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్ లతో కలిసి శనివారం కేంద్ర సహాయ మంత్రి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ సదస్సు గుంటూరులో జరగడం గొప్ప అవకాశం అన్నారు. దీనిని ఒక అవకాశంగా తీసుకుని గుంటూరు పేరు ప్రతిష్టలు మారుమ్రోగే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రతి అంశంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్



కళ్యాణ్ తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 130 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి వాటర్ షెడ్ - పిఎంకెఎస్ వై జాతీయ సదస్సు (వాటర్ షెడ్ మహెూత్సవ్) రెండు రోజుల పాటు - నవంబరు 10, 11 తేదీల్లో గుంటూరులో జరుగుతుందని ఆయన చెప్పారు. మొదటి రోజు గుంటూరులో ఐటిసి హెూటల్లో ప్రారంభ కార్యక్రమం జరుగుతుందన్నారు. రెండవ రోజు వెంగళాయపాలెంలో జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, అదనపు ఎస్పీ రమణ మూర్తి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, తహసిల్దార్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ భవన్ తాత్కాలిక రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** అమరావతి రోడ్డులో నూతనంగా మాదిగ భవన్ తాత్కాలిక రాష్ట్ర కార్యాలయాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఏపి ఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్ లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మాదిగ జాతి, యువకులు ఉన్నత పదవులు, ఉద్యోగాలు అధిరోహించడానికి ఒక వేదిక కావాలన్నా సంకల్పంతో మాదిగ భవన్ ఏర్పాటు ఉద్దేశ్యమన్నారు. మాదిగ భవన్ మనందరి భవన్ అని అన్నారు. సమాజంలోని అన్ని పేద వర్గాల అభివృద్ధి నిమిత్తం ఈ మాదిగ భవన్ నిర్మాణం చేయటం జరిగిందని చెప్పారు. మాదిగ జాతి అభ్యున్నతకు ఇది ఒక తొలి కార్యక్రమంగా అందరూ భావించాలని కోరారు. ఉన్నత చదువులు చదువుకొని వేలాది మంది విద్యార్థులు గ్రామాలలో ఉద్యోగ అవకాశాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



సమాజంలోని పేద వర్గాల అభ్యున్నతకు స్వచ్ఛందంగా సహకారం అందజేయాలని కోరారు. మాదిగ భవన్ కార్యాలయం ద్వారా మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి, అభివృద్ధికి మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. మాదిగ జాతి అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం తరపున ఒక స్థలాన్ని కేటాయించి మాదిగ అభివృద్ధి భవన్ ఏర్పాటు చేయాలని కోరారు.



మాదిగ సామాజిక వర్గం అభివృద్ధికి మేము ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ భవన్ సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పారి షాలేము రాజు, ఉపాధ్యక్షులు నలుకుర్తి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సౌపాటి రత్నం, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగం గుంట్ల ఆదాం, కోశాధికారి బుల్లా కిషోర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో ఆకలి తీర్చే దానికన్నా గొప్పదేదీ లేదు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ఈసృష్టిలో ఆకలి తీర్చే దానికన్నా గొప్పదేదీ లేదని అన్నదానం మహాదానమని అన్నం పెట్టడం అంటే ప్రాణం నిలబెట్టడమేనని పెదకూరపాడు మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు,బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన ఆర్తిమళ్ల శేషయ్య,జానకి దంపతుల కుమార్తె హేమశ్రీ,నేతాజిల వివాహం సందర్భంగా పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్ళూరు శాంతి కాలనీలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ పేదవారికి భోజనాలు ఏర్పాటు చేసిన శేషయ్య కుటుంబీకులు అభినందనీయులన్నారు.ఈ కార్యక్రమంలో అర్తిమళ్ళ వెంకటరావు,గల్లా వసంతరావు, జనచైతన్య సమితి ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,కొర్రపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా 250 మందికి అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.



## ఎకో పార్కు లో అటవీ అమర వీరుల స్తూపం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి బి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఎయిమ్స్ వైద్యశాల వెంబడి గల ఎకో పార్క్ ఆవరణలో అటవీ శాఖ అధికారులు అటవీ అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయిస్తున్నారు. ఈనెల 10 వ తేదీన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఈ స్థూపాన్ని తొలుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తారని భావించారు. తిరుపతిలో ఇదే తరహా కార్యక్రమాన్ని నిర్వహించడంతో మంగళగిరిలో కార్యక్రమం రద్దయినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

## అడిగిన డబ్బు లు ఇవ్వలేదన్న నెపంతో కన్నతల్లి ఎదుటే కొడుకుని దారుణ హత్య చేసిన కసాయిలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ .** దుగ్గిరాల గ్రామంలోని రజక పేటకు చెందిన నేలపు వీరయ్య (37 )నీ అప్పు ఇప్పించలేదనే. కక్షతో కన్నతల్లి ఎదుటే దారుణ హత్య చేశారు. దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామానికి చెందిన నవీన్, కృష్ణ యువకులు వీరయ్య పై కక్ష పెంచుకొని హత్య చేసినట్లు తెలుస్తుంది. వీరయ్య కు భార్య ,కుమారుడు, కుమార్తె ఉన్నారు . ఘటన స్థలానికి చేరుకున్న ఇన్చార్జి సీఐ వీరాస్వామి ,సిబ్బంది క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐ వీరాస్వామి మాట్లాడుతూ మృతుడు వీరయ్య ఇంటి వద్దకు వచ్చి డబ్బులు కావాలని అడగగా డబ్బులు ఇప్పించేందుకు నిరాకరించాడని, , కొంత సమయం తర్వాత. మృతుడు వీరయ్య తన తల్లిని ఇంటికి సమీపంలోని ప్రథమ చికిత్స కేంద్రానికి తీసుకుని వెళ్ళగా నీలం నవీన్, అతని బావ అత్తిలి గోపాలకృష్ణ సహాయంతో ప్రధమ చికిత్స కేంద్రం ఎదుటే బండిపై వచ్చి ఒక్కసారిగా కన్నతల్లి ఎదుటే వీరయ్యను కత్తితో దాడి చేసి హత్యకు , పాల్పడ్డారని ,నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామని తెలిపారు . మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . హత్యకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నట్లు తెలుస్తుంది . మృతిని భార్య మాట్లాడుతూ ప్రతి శనివారం నవీన్ అనే వ్యక్తి. వీరయ్య దగ్గర డబ్బులు తీసుకుని చికెన్ దుకాణం నిర్వహిస్తూ చికెన్ అమ్మిన డబ్బులను తదుపరి రోజు చెల్లించేవాడని ఈ క్రమంలో మరింత డబ్బు కావాలని అడగడంతో అతను తిరస్కరించగా ఇద్దరు మధ్య వివాదం జరిగిందని, నవీన్ అతను బంధువు కృష్ణ సహాయంతో హత్య చేశారని మృతని భార్య తెలిపింది.

# ఉపాధి హామీ పథకం అమలుకు పెద్ద చెరువులను గుర్తించండి

## కేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులలో భాగంగా జిల్లాలో పెద్ద చెరువులను గుర్తించాలని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ, గృహ నిర్మాణం, గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద చెరువులను గుర్తించి వాటిని అందంగా ఆహ్లాదకరంగా రూపొందించాలని అన్నారు. పెద్ద చెరువులు నీటి పరిరక్షణకు ఎంతగానో తోడ్పడతాయని మంత్రి చెప్పారు. వాటి వద్ద వాకింగ్ ట్రాక్లు వంటివి ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎక్కువ ఉపయోగం ఉంటుందని అన్నారు. ఉపాధి హామీ పనుల సుస్థిర ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. జాబ్ కార్డు ఉన్న వేతనదారులు అందరికి ఇ - కెవైసీ పూర్తి చేయలని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఉపాధి హామీ గొప్ప వరమని పేర్కొన్నారు మెటీరియల్ కాంపోనెంటు ఎక్కువగా జనరేట్ చేయడానికి ప్రయత్నించాలని తద్వారా జిల్లాలో మౌలిక సదుపాయాలను కల్పించుటకు అవసరమగు నిధులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఉపాధి హామీ కింద కొబ్బరి, కాయగూరలు వంటి పంటలను ప్రోత్సహించడం జరుగుతుందని, అయితే వాటిలో ఏది రైతులకు ఎక్కువ లాభదాయకత ఉందో విశ్లేషించాలని ఆదేశించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ క్లస్టర్లను ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామని, అవసరమగు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. గుంటూరు జిల్లా పచ్చళ్ళ తయారీకి ప్రసిద్ధి చెందిందని, అందుకుగాను కొన్ని ఉత్తమ స్వయం సహాయక సంఘాలను క్లస్టర్ గా ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పచ్చళ్ళు తయారు చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఉత్తమ పనితీరు కనబరిచే స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ, పంట పొలాల్లో గుంటలు, వివిధ పథకాల క్రింద క్లస్టర్ల ఏర్పాటు తదితర అంశాలను గురించి ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని చెప్పారు. అవగాహన కల్పించుటకు డిజిటల్ వాహనాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గృహ నిర్మాణానికి ప్రతి లేఅవుట్లో చేపట్టాల్సిన అవసరాలు గుర్తించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లాలో చేపడుతున్న పనుల వివరాలను తెలిపారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 15 మండలాల్లో 234 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 31 లక్షల పని దినాలను కల్పించడం జరిగిందని చెప్పారు. అమృత్ సరోవర్ మొదటి దశలో 74 చెరువులను ప్రారంభించి పూర్తి చేశామని, రెండవ దశలో 25 చెరువులను మంజూరు చేశామని రెండు ఇప్పటికి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1,40,000 జాబు కార్డుదారులకు ఇ - కేవైసీ పూర్తి చేశామని తెలిపారు. 1498 పంట గుంతలను మంజూరు చేయగా ఇప్పటి వరకు 242 పూర్తి చేశామని ఆయన చెప్పారు. రైతులు పంట కుంటలు ఏర్పాటుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రతిపాడు నియోజకవర్గంలో ఉప్పు నీరు వస్తుందని అటువంటి ప్రాంతాల్లో పంట కుంటలు ఏర్పాటు చేయడం వలన మంచినీరు వచ్చుటకు అవకాశాలు ఎక్కువగా ఉంటుందని దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. జిల్లాలో ఏడు శాతం మాత్రమే పచ్చదనం ఉందని ఇందుకుగాను పెద్ద ఎత్తున మొక్కలు నాటుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. కాలువ గట్ల మీద ఎక్కువగా మొక్కలు నాటడానికి అవకాశాలు ఉన్నాయని చెప్పారు ఉద్యానవన పంటల కింద 278 ఎకరాల్లో మొక్కలు నాటామని, 24 ఎకరాల్లో పశు దానా వేయడం జరిగిందని, 38 ఎకరాల మేర దారి పొడవునా మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, కొన్ని సంఘాలు ఏడాదికి కోటి రూపాయలు పైగా టర్నోవర్ కలిగి ఉన్నాయని వివరించారు. క్లస్టర్ల క్రింద వివిధ ప్రాజెక్టులకు డిపిఆర్ లను సమర్పించామని తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ అధికారి జిల్లాలో గృహ నిర్మాణాల వివరాలను తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ బి.ఆర్. గవాయి పై దాడిని ఖండిస్తూ ఢిల్లీలో మహా ధర్నా



**మంగళగిరి, మేజర్ న్యూస్:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలో వివిధ సామాజిక, ప్రజాస్వామిక సంస్థలు, నాయకులు ఢిల్లీలో మహా ధర్నా నిర్వహించేందుకు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహా ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులను ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆవిష్కరించారు..ఈ మహా ధర్నా ఈనెల 20వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్దజరగనుంది. అనేక దళిత, బహుజన సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.న్యాయవ్యవస్థపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి అని, రాజ్యాంగ విలువలను రక్షించడంలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్నా పూర్తిగా శాంతియుతంగా జరుగుతుందని, దేశ రాజ్యాంగ వ్యవస్థ, న్యాయ పరిపాలన పట్ల గౌరవం ఉంచే విధంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ వెంకట్రావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ నవంబర్ 8 :** పట్టణంలోని ఐలాండ్ సెంటర్ వద్దఆటో డ్రైవర్లకు రోడ్డు నిబంధనలు పాటించాలని, ఎవరైనా రూల్స్ అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకట్రావు హెచ్చరించారు.ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, కాకి డ్రెస్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్సు, ప్రమాద బీమా పొంది ఉండాలన్నారు. డ్రైవర్లు అప్రమత్తతో లేకపోతే మన జీవితాలే కాకుండా, ప్రయాణికుల జీవితాలు, వారి కుటుంబాలు రోడ్డున పడతాయి అన్నారు. ప్రతి ఒక్క వాహనానికి ఆర్ సి బుక్, పొల్యూషన్,ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. లైసెన్సు లేని వారికి ఆర్టీఓ అధికారులతో మాట్లాడి అందరికీ తప్పకుండా లైసెన్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. రూల్స్ ఎవరైనా అతిక్రమించి, ప్రవర్తించినా ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు. ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దాన్నారు. ఆటోలో ప్రయాణించే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, పట్టణ ఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిల్లర్ల జోలికి పోవద్దంటూ హుకుం...



- డీలర్లపై పాశుపత అస్త్రం సంధిస్తున్న అధికారులు
- చిన్నచిన్న కేసుల నమోదుకై ఒత్తిడి..
- వ్యత్యాసాన్ని గుర్తించండి..
- ఎక్కడికి చేరాయో గుర్తించకండి...!?
- ఒత్తిళ్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి అంటూ ఉన్నతాధికారి ఆదేశాలు..!?

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : పైనుంచి ఒత్తిళ్లు ఉన్నాయి. జిల్లా సరఫరాల శాఖలో రేషన్ అక్రమ రవాణాపైన, నిల్వల పైన కేసులు నమోదు చేయాలి. కేసుల నమోదు చేయకుంటే అభాస పాలవుతాం. కేసు నమోదు చేసి అంశంలో జాగ్రత్తలు తీసుకోండి. కొత్త సమస్యలు తెచ్చి పెట్టొద్దు... ఈ సూచనలతో జిల్లా వ్యాప్తంగా కేసు నమోదు చేయాలంటూ జిల్లా సరఫరాల శాఖ అధికారి కిందిస్థాయి ఉద్యోగులకు దిశా నిర్దేశం చేసినట్లుగా తెలుస్తోంది. ఈ ఆదేశాలను అందుకున్న సివిల్ సప్లై మండల స్థాయి అధికారులు రేషన్ డీలర్ల పై పాశుపత్రాస్త్రాన్ని సంధిస్తున్నారు. చిన్న చిన్న డీలర్ల వద్దకు వెళ్లి బియ్యం, పంచదార తగ్గాయి... కేసు నమోదు చేయాల్సిందే నంటూ కన్నెర్ర చేస్తుండడంతో బిక్క చిక్కిన రేషన్ డీలర్లు బెంబేలెత్తిపోతున్నారు..



పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ సొంత జిల్లాలో మంత్రి పరువును కాపాడేందుకు జిల్లా అధికారులు తీవ్రంగానే కృషి చేస్తున్నారు. పనిచేస్తున్నట్లే ఉండాలి.. కేసు నమోదు అవ్వాలి.. తిమింగలాలకు ( రేషన్ మాఫియాకు) మాత్రం నష్టం జరగకూడదు అన్న సూత్రాన్ని వంట పట్టించుకున్న జిల్లా సరఫరాల శాఖలోని కొందరు ఉద్యోగులు అత్యంత జాగరుకతతో జాగ్రత్తలు తీసుకుంటూ కేసు నమోదు చేస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి సంగతేమో గాని సివిల్ సప్లై శాఖలోని కొందరు ఉద్యోగుల తీరుపై అత్యున్నత స్థానంలో అధికారం చలాయించే వారికి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులుగా ఉన్నవారికి, మంత్రులను కలిసి రేషన్ డీలర్లు ఫిర్యాదు చేయడానికి సన్నద్ధమవుతున్నట్లుగా తెలిసింది.

### కేసులు నమోదు చేసేందుకు ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు...

రేషన్ అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఉన్నత అధికారుల నుండి వచ్చిన ఆదేశాల మేరకు కేసును నమోదు చేసేందుకు సివిల్ సప్లై శాఖ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రేషన్ డీలర్ మొదలుకొని సప్లై చేసే ఆటోవాలాలు, వాటిని నిలువ చేసే మిల్లర్ల వద్ద నుండి అనేక రూపాలలో ఒత్తిళ్లు వస్తున్నట్లుగా తెలుస్తోంది. పెద్ద స్థాయిలో నేరాలు చేసే వారిని వదిలిపెట్టి అట్టడుగు స్థాయిలో ఉన్న వారిని బలి పశువులు చేసేందుకు గత వారం రోజులుగా సివిల్ సప్లై శాఖ అధికారులు రేయింబవుళ్ళు పనిచేస్తున్నారు. పెద్ద పెద్ద వారిని, భారీ స్థాయి నిలువ చేసే మిల్లర్లను వదిలి కొద్దిపాటి వ్యత్యాసం ఉన్న వారిపైనే కేసు నమోదు చేస్తుండడం తమకు పూర్తిగా ఇష్టం లేదని ఓ ఉద్యోగి నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి ముందు వాపోవడం గమనార్హం.



### వ్యత్యాసాలను గుర్తించండి చాలు

పైనుంచి ఒత్తిళ్ళు ఉన్నాయనే కారణాన్ని చూపెడుతూ గత ఐదు రోజులుగా జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లై శాఖ అధికారులు జంబ్లింగ్ పద్ధతిలో ఒక మండలంలో పనిచేసే వారిని మరో మండలానికి కేసులు నమోదు చేసేందుకు విధులు కేటాయించడం జరిగింది. ఈ విధులు కూడా సక్రమంగా నిర్వహించలేక ఉద్యోగులు నానా వస్తువులు పడుతున్నారు. బాధ్యతలు చెప్పారు తప్పా.. నిజాయితీగా కేసులు పూర్తిస్థాయిలో నమోదు చేసేందుకు అవకాశం ఇవ్వడం లేదని తోటి ఉద్యోగులతో రాబోతున్నారు. రేషన్ షాపుల వద్ద ప్రతి నెల ఒకటో తేదీ నుండి రేషన్ పంపిణీ ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియ సుమారు 15 రోజులకు పైగానే కొనసాగుతోంది. అటువంటిది తొలి రెండు రోజుల్లోనే రేషన్ షాప్ ల నుండి టన్నులకొద్ది బియ్యం అక్రమార్కులకు చేరింది. నగరంలో భారీగా నిల్వలు చేరాయి. అయినా భారీగా నిల్వలు ఉన్న చోటికి వెళ్లొద్దని, రవాణా చేసే వారిని అడ్డుకోవద్దని, అడ్డుకున్న అంతవరకే కేసు నమోదు చేయాలని.. అవి ఎక్కడికి వెళ్తున్నాయో వారి పేరుతో కేసు నమోదు చేయవద్దని కిందిస్తా ఉద్యోగులకు మౌఖిక ఆదేశాలు అందినట్లుగా వినికిడి. అమాత్యుల వారు చెప్పిన విధంగానే వ్యత్యాసాలను గుర్తించి కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

### అక్రమ నిల్వలు పెట్టిన మిల్లర్లపై చర్యలేవి..

గుంటూరు జిల్లాలోనూ, అలాగే నగరంలో ఉన్న రేషన్ షాపులకు ఎంఎల్ఎస్ పాయింట్లు నుండి స్టేజ్ టు కాంట్రాక్టర్ ద్వారా చేరిన రేషన్ బియ్యం టన్నులకొద్దీ మూడు రోజుల వ్యవధిలోనే మాయం అయిపోయాయి. అలాగే పంచదార ప్యాకెట్లు కూడా మాయమయ్యాయి.చాలా షాపులలో షార్టేజి వచ్చింది. ఉండాల్సిన నెల కన్నా ప్రస్తుతం ఉన్న నిల్వలలో వ్యత్యాసం చాలా పెద్ద మొత్తంలో ఉన్నట్లుగా తనిఖీలకు వెళ్లిన అధికారులు గుర్తించారు. జిల్లాలో చాలా చోట్ల కేసును నమోదు చేశారే తప్ప మూడు రోజులు దాటుతున్నప్పటికీ మధ్యవర్తి పంచనామ నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారు. కేసు నమోదు చేయగానే మధ్యవర్తి పంచనామ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎందుకు కాలయాపన చేస్తున్నారో అమాత్యుల వారికే ఎరుక. ఇదిలా ఉంటే గుంటూరు జిల్లా వ్యాప్తంగా అరడజనుకు పైగా రైస్ మిల్లులు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లుగా గత ఏడాది జిల్లా అధికారులు గుర్తించారు. అప్పట్లో కొందరిపై కేసులు కూడా నమోదు చేశారు. ఇప్పటికీ సదరు వ్యాపారులు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూనే ఉన్నట్లుగా తెలుస్తోంది. మళ్లీ వారి జోలికి వెళ్లేందుకు మాత్రం అధికారులు తీవ్రంగా మదన పడుతున్నారు. ఆయా మిల్లులో భారీ స్థాయిలోనే నిల్వలు ఉన్నట్లుగా వినికిడి. రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు ఎఫ్సీఐకి బియ్యం తోలు ఎందుకు అవసరమైన అనుమతులు కూడా తెచ్చినట్లుగా తెలిసింది. ప్రస్తుతం అనుమతులు ఉన్న వారిపై గతంలో అక్రమ రేషన్ నిల్వ లపై కేసులు నమోదైన సందర్భం ఉంది. ఆయా కేసులను 3 నెలల వ్యవధికి మించకుండానే కొట్టి వేయించుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ విధంగా రేషన్ అమ్ముకున్నారని, షాపులో పెద్ద మొత్తంలో వ్యత్యాసం ఉందని కేసులు నమోదు చేస్తున్న సివిల్ సప్లై అధికారులు, బియ్యం కొనుగోలు చేసిన మిల్లర్లపైన, రవాణా చేస్తున్న ఆటోల పైన, ఎందుకు కేసులు నమోదు చేయడం లేదన్నది సామాన్య డీలర్ల ప్రశ్న. ఈ ఏడాదిలో మిల్లర్లపై కేసు నమోదు చేయమని, సివిల్ సప్లై శాఖ మంత్రి గుంటూరు జిల్లా చెందిన వారు కావడంతో గుంటూరు జిల్లాలోని వ్యాపారులకు ఊరట కలిగిస్తామని జిల్లా స్థాయిలో కొందరు ఉద్యోగులు అధికారులు మిల్లర్లతో ఒప్పందం చేసుకున్నట్లుగా వినికిడి. ఈ విషయం తెలియని కొందరు ఉద్యోగులు పిల్లలపై కేసు నమోదు చేస్తామని మాట వరసకి చెప్పిన సందర్భంలో అటువంటి తప్పులు చేయొద్దని హుకుం జారీ చేసినట్లుగా సమాచారం.



## రేషన్ మాఫియాలోని కీలక వ్యక్తులను, సహకరిస్తున్న అధికారులను వదిలిపెట్టం

### ఎమ్మెల్యే గళ్ళ మాధవి హెచ్చరిక

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దుష్టపాలన అంతమైనా, ఇంకా దుష్టులు అంతం కాలేదని దుష్టమూలాలు ఇంకా అక్కడక్కడ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కొనసాగుతూనే ఉన్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్ మాఫియాలో కీలకంగా పనిచేస్తున్న వైసీపీ నాయకుడిపై, వారికి సహకరించిన ప్రతి అధికారిపైనా చట్టపరంగా ఉక్కుపాదం మోపి, దోచుకున్న ప్రజాధనాన్ని పూర్తిగా ప్రతి పైసా రికవరీ చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించారు.పేదలకు అందాల్సిన ప్రతి బియ్యపు గింజ వారి చెంతకే చేరుతుందన్నారు. వాటిని కూకటి వేళ్లతో పెకలించి ప్రజాధనాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం సర్వధా సన్నధంగా ఉంటుందని హెచ్చరించారు.శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న రేషన్ మాఫియా వెనుక వైసీపీ నాయకుల ప్రత్యక్ష ప్రమేయం ఉందన్నారు. పేదల హక్కుగా భావించే రేషన్ బియ్యాన్నిసైతం అక్రమంగా తరలించి, దాని ద్వారా వస్తున్న అక్రమ సంపాదనను రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు వైసీపీ నాయకులు నీచమైన ప్రణాళికలు రచిస్తున్నారన్నారని ఆరోపించారు. ప్రజాధనంపై వైసీపీ కబంధ హస్తాలు ఇంక పనిచేయవని, పేద ప్రజల ఆకలిని రాజకీయం చేసి, వారి వాటా బియ్యాన్ని దోచుకుని ఎన్నికల వ్యయానికి వాడుకోవాలనే మీ అవినీతి కుతంత్రాలకు కూటమి ప్రభుత్వం చెక్ పెడుతుందన్నారు. తమ హెచ్చరికలను కాదని చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే, పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని సంపాదించిన కోట్ల రూపాయల ఆస్తులను కరగదీస్తామని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు, తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టబోమని, ఎంతటి శక్తిమంతమైన నాయకుడైనా సరే క్షమించే ప్రసక్తే లేదని సూటిగా వార్నింగ్ ఇచ్చారు.

# ఆవులు రోడ్ల మీదికి రాకుండా చర్యలు తీసుకోవాలి

- గుంటూరు నగర కమిషనర్ ఆదేశం
- 10 నుండి జిఎంసి వెంగళాయపాలెం బందెల దొడ్డికి ఆవులు తరలింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు నగరంలో ఆవుల యాజమానులకు తుది హెచ్చరిక గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ కి తీవ్ర ఆటంకంగా ఉంటున్న ఆవులు, ఎద్దులు, దూడలను ఈనెల 10వ తేదీ (సోమవారం) నుండి వెంగళాయపాలెంలోని జిఎంసి బందెలదొడ్డికి తరలిస్తున్నామని, ఆయా పశువులను వాటి యజమానులు రోడ్ల మీదకు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన రహదారులపై పశువులు విచ్చలవిడిగా ఉండడం వలన వాహనదార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని సమయాల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే పలుమార్లు పశువులను రోడ్ల మీదకు వదిలితే తగు చర్యలు తీసుకుంటామని తెలియచేసినా యజమానులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు. ఆవుల వలన ఎదురయ్యే సమస్యలపై వివిధ సోషల్ మీడియా, ఇతర మీడియాల్లో కూడా ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ప్రజా ప్రయోజన దృష్ట్యా రోడ్ల మీద ఉండే ఆవులు, ఎద్దులు, దూడలను జిఎంసి బందెలదొడ్డికి తరలించాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. బందెలదొడ్డికి తరలించిన పశువులను విడుదల చేయబోమని, అలాగే భారీ అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కనుక పశువుల యజమానులు వాటిని రోడ్ల మీదకు రాకుండా చూసుకోవాలని, ప్రజలు ఎవరైనా రోడ్ల మీద పశువుల వలన సమస్య ఎదుర్కొంటే జిఎంసి కాల్ సెంటర్ 08632345103కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.



# కోలాహలంగా రెండవ రోజు సాగిన వివిఐటీయు బాలోత్సవ్- 2025








పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రపంచ తెలుగు బాలల పండుగ "వివిఐటియు బాలోత్సవ్ 2025" వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి నందు చిన్నారుల కేరింతలతో రెండవ రోజు కోలాహలంగా సాగాయి. సెలవు దినాలు కావటంతో పెద్ద మొత్తంలో సందర్శకులు హాజరు కావడంతో బాలోత్సవ్ ప్రాంగణం సందడిగా మారింది. 280 పాఠశాలల నుండి 4000 మంది విద్యార్థులు రెండవ రోజు నిర్వహించిన సబ్ జూనియర్స్ విభాగాల పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో భాగంగా జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం తదితర అంశాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 350 జానపద నృత్యాలు వేదికల వద్ద ప్రేక్షకుల కరతాల ధ్వనులతో సందడిగా సాగాయి. బాలబాలికలచే ప్రదర్శించిన 54 నాటికలు చిన్నారులకు సమాజంపట్ల వున్న దృక్పథాన్ని సామాజిక అవగాహనను వెలికితీసే విధంగా సాగాయి. సమాజానికి హితవు పలికే విధంగా విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలోని సృజనాత్మకతను వెలికితీసాయి. పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అనుభవాల మార్పిడి కోత్తధనం నేర్పించటానికి ఉపయోగపడేలా న్యాయ నిర్ణేతలు ప్రత్యేక బోధనలు చేసారు. వాద్య సంగీతంలోని రాగప్రధానం, తాళ ప్రధానం, ఆహుతులను ఆకట్టుకున్నాయి. పోటీల అనంతరం నిర్వహించిన గజల్ శ్రీనివాస్ సంగీత కచేరి చిన్నారులను అలరించింది.





## ఐ ఫోన్ తయారీకి గేట్ వే గా కుప్పం

-యాపిల్ ఫోన్  ఇక నుంచి మేడ్-ఇన్ కుప్పం

-కుప్పానికి హిందాల్కో పరిశ్రమ తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు

- ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** జగన్ రెడ్డి పాలనలో ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు.. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశాడు. రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసి, రాష్ట్రాన్ని నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, కిడ్నాప్‌లు, అత్యాచారాలు, ఫేక్ పోస్టులు, గంజాయి వ్యాపారంతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఆ సంకల్పంలో భాగంగానే 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గత 16 నెలల నుంచి దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ తోపాటు పలు దేశాలు తిరిగి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారని అన్నారు. ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రప్పించారని చెప్పారు. ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అమెరికా దిగ్గజం యాపిల్ కోసం ఐఫోన్ చాసిస్‌కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇక నుంచి కుప్పం నుంచే సరఫరా అవుతుందని తెలియజేశారు. హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తోందని దీని ద్వారా 613 ప్రత్యక్ష ఉద్యోగాలతోపాటు లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో వేలాది అనుబంధ ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లోకి లాగే గేట్‌వే గా కుప్పం మారిందని ఆమె అన్నారు. చంద్రబాబు-లోకేష్ కష్టపడి పరిశ్రమలు తీసుకొస్తుంటే సిగ్గులేకుండా జగన్ రెడ్డి దొంగ మెయిల్స్ పంపి అభివృద్ధిని అడ్డుకుంటున్నాడు. జగన్‌కు తన సొంత పరిశ్రమలైనా నకిలీ మద్యం పరిశ్రమ, అక్రమ మైనింగ్ దందా, గంజాయి వ్యాపారం, మహిళలను కిడ్నాప్ చేసి వ్యాపారం చేసే పరిశ్రమలు మూతపడతాయని జగన్ భయంతో ఉన్నారు. జగన్ పీపీఏలు రద్దు చేయడంతో ప్రజల సొమ్ము రూ.10 వేల కోట్లు ఫైన్ కట్టాల్సిన దుస్థితి వచ్చిందని  మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని జిమ్మిక్కులు చేసినా వారి శ్రమ వృథానే అని అన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడేది చంద్రబాబు నాయుడు ఒక్కడే. జగన్ కుట్రలకు ఫుల్ స్టాప్ పెట్టేది చంద్రబాబు నాయుడేనని జగన్ గుర్తుపెట్టుకోవాలి. కుప్పం నియోజకవర్గానికి హిందాల్కో పరిశ్రమ తీసుకొచ్చిన ఐటీ మంత్రి నారా లోకేష్  ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సేవలో నిబద్ధతతో వ్యవహరించాలి

- వారంలో ఒక రోజు ఖచ్చితంగా ప్రజా వేదిక కార్యక్రమం ద్వారా అర్జీలు స్వీకరించాలి
- ఫేక్ ప్రచారం పట్ల నాయకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- పార్టీ కార్యాలయ విభాగాల సమీక్షా సమావేశంలో  సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా పార్టీ నాయకులు సమన్వయం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లోని పార్టీ కార్యాలయ విభాగాలతో శనివారం ఆయన  సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకుల బాధ్యతలపై ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు కార్యకర్తల బీమా, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. పార్టీ కార్యకర్తల బీమాకు సంబంధించిన లెటర్లు ఇంకా అందించని వారి వివరాలను సేకరించి తనకు అందజేయాలన్నారు. పేదలకు సేవలో కార్యక్రమానికి క్రమం తప్పకుండా తాను హాజరవుతున్నానని, నాయకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ  పాల్గొనాలన్నారు. ప్రజా సేవలో నేతలు నిబద్ధతతో వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యక్రమాలకు నాయకులు తప్పనిసరిగా హాజరై ఫీల్డ్‌లో ఉండాలని స్పష్టం చేస్తూ, ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన, విశేష ఆదరణ లభించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రతి నాయకుడు ప్రత్యేక సమయం కేటాయించాలని కోరారు. ఇక నుండి ప్రతి ప్రజాప్రతినిధి వారంలో ఒకరోజు ఖచ్చితంగా ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించాలని సూచించారు. ప్రతి జిల్లాకు నియమించిన ఇంఛార్జి మంత్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ వివరాలను తెప్పించుకొని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలని, నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో, అక్కడా పరిష్కారం చూపకపోతే రాష్ట్ర స్థాయిలో పరిష్కారం చూపించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. పార్టీ నేతలు జవాబుదారీతనంతో వ్యవహరిస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా వైసీపీ నుండి వచ్చిన వారికి కొందరు ఎమ్మెల్యేలు ప్రాధాన్యత ఇస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని, సీనియర్లను, పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా బయట నుంచి వచ్చిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ఎమ్మెల్యేలకు నచ్చిన కార్యకర్తలే కాకుండా పార్టీలోని సీనియర్స్‌ను కూడా కలుపుకొని పోవాలని సూచించారు. ప్రతి రోజు కార్యాచరణను అమలు చేసి, వారానికోసారి విశ్లేషించి, నెలకోసారి సమీక్షించి, ప్రజల అభిప్రాయాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నానని, ప్రతిఒక్కరి పనితీరుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని చంద్రబాబు తెలిపారు. వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వల్ల పేదలకు నాణ్యమైన వైద్యం అందడంతో పాటు పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. శరవేగంగా మెడికల్ కాలేజీలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అసత్యాలతో అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాను సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు, ప్రజలకు అండగా నిలబడితే జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నాడన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ శ్రేణులను చైతన్యం చేయడంపై నాయకులు దృష్టి సారించాలని కోరారు. కూటమి నాయకులతో సమన్వయం, పార్టీలో క్రమశిక్షణ, సేవా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత బలపరచాలని సూచించారు. కూటమిలోని పార్టీలతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదే విధంగా ట్రస్ట్ బోర్డ్ కమిటీలను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు.

# నేడే గౌడ కుటుంబ సభ్యులకు 17వ కార్తీక వన సమారాధన ఆహ్వానం




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో దేవరంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని పార్కులో ఏర్పాటు చేసుకునే కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ది. 09-11-2025 న (ఆదివారం) గౌడ సంఘీయులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిడుగురాళ్ల గౌడ సంఘం పెద్దలు కోరుచున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ గౌడ్, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, ఏపీ ఎస్ టీ ఆర్ టీ సి చైర్మన్ కొనకళ్ళ నారాయణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు, ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు వాకా రాంగోపాల్ గౌడ్, రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యమా మురళి గౌడ్, రాష్ట్ర గీత బంధు సేవా ట్రస్ట్ అధ్యక్షులు వీరంకి రంగారావు గౌడ్, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇవి నారాయణ గౌడ్, జై గౌడ సేన జాతీయ అధ్యక్షులు ఏడుకొండలు, ఉమ్మడి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఈడే మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల వెంకటరమణ గౌడ్, గాలి జ్ఞాన ప్రకాష్ గౌడ్ (డి ఎఫ్ ఒ చిత్తూరు), పల్నాడు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ సైదులు గౌడ్ పాల్గొనెదరు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములకు ప్రత్యేకమైన సద్ది ఏర్పాటు కలవు కావున మాల ధరించిన స్వాములందరూ తప్పక హాజరు కాగలరని తెలిపారు.

## లత డయాబెటిస్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రకాశం రోడ్డు లోని లతాస్ డయాబెటిక్ కేర్, రెయిన్బో ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గుంటూరు కు చెందిన ఒమేగా క్యాన్సర్ వైద్య శాల వైద్యులు డాక్టర్ శుభ శ్రీ, డాక్టర్ రాజీవమోహన్ తదితరులు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం లో లతా డయాబెటిక్ కేర్ నిర్వాహకులు డాక్టర్ జీవనలత షుగర్, థైరాయిడ్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శుభ శ్రీ మాట్లాడుతూ క్యాన్సర్ ను తొలిదశ లో గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. అనారోగ్యంతో బాధపడే వారు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని, ముఖ్యంగా స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మి, అలేఖ్య, ఒమేగా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 11 న విద్యుత్ అదాలత్



**తెనాలి, మేజర్ న్యూస్ :** కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసేల్ ఫోరమ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్, అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ శనివారం తెలిపారు. స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. సిజి ఆర్ఎఫ్ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ ,ఫోరమ్ సభ్యులు, విద్యుత్ శాఖ సూపరిన్టెంట్ ఇంజనీర్ గుంటూరు వారితోపాటు, విద్యుత్ శాఖ సంబంధించిన పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా సర్వీస్ నెంబరు అడ్రస్ సెల్ నెంబర్ తో కూడిన తమ అర్జీలను సమర్పించి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, హెచ్చుతగ్గులు, మీటర్ సమస్యలు, విద్యుత్ బిల్లుల సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించినఅన్ని సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ కోరారు.

## వృద్ధాశ్రమం లో యోగా సాధకులు అల్పాహారం పంపిణీ

**తెనాలి, మేజర్ న్యూస్ :** యోగా గురువు కిషోర్ గురూజీ శిష్య బృందం ఆధ్వర్యంలో శనివారం స్థానిక నాజరుపేట లోని మన ఇల్లు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. యోగ సభ్యులు ఏలూరి సావిత్రి మాతాజీ ఏలూరి శేషగిరి రావు స్వామీజీ ల వివాహ వార్షికోత్సవ సందర్భముగా వృద్ధులకు సహపంక్తి అల్పాహారం అందించారు. దానితో పాటు కిడ్నీ వ్యాధిగ్రస్తురాలైన లలిత కుమారి కి ప్రతి నెల అందించే కిరాణా వస్తువు లను విద్యకుమారి మాతాజీ, బియ్యం ను సూర్యనారాయణ స్వామి అందజేశారు. ఈ సందర్భంగా దానం ఎలా ఇవ్వాలో, దానం శ్రద్ధగా ఇవ్వడం వల్ల దైవానుగ్రహం నకు పాత్రులు కాగలరని ఉపనిషత్తుల ద్వారా కిషోర్ గురూజీ ప్రవచనము ఇచ్చారు. కార్యక్రమంలో యోగ సభ్యులు తాడికొండ స్వామి, ముంత స్వామి, గౌడ వర్తి స్వామి, రాణి మాతాజీ, కోమల, భూలక్ష్మి సూర్యనారాయణ, సుబ్బారావు స్వామి, నాగరాజు స్వామి, ఇస్మాయిల్, రాంబాబు ఇంకా పలువురు యోగ సాదకులు పాల్గొన్నారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘ సమావేశం



తెనాలి, మేజర్ న్యూస్ : శ్రీ విరాట్ విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘం, తెనాలి వారి ద్వైవార్షిక సర్వ సభ్య సమావేశం కాకతీయ కో ఆపరేటివ్ బ్యాంకు మీటింగ్ హాల్ లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు పి ఎస్ ఆర్ బ్రహ్మా చార్యులు అధ్యక్షత వహించగా, గాంధీ హృదయధారి వజ్రాల రామ లింగా చారి, నూతలపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ప్రార్ధన గీతం అనంతరం దివంగత సభ్యులకు నివాళులు అర్పించినారు. తదనంతరం కార్యదర్శి నివేదిక, జమా ఖర్చుల ఆమోదము జరిగినది. తదుపరి పలువురు వక్తలు వివిధ అంశాలపై మాట్లాడరు. అనంతరం జరిగిన ఎన్నికలలో పి ఎస్ ఆర్ బ్రహ్మ చార్యులు అధ్యక్షులు గానూ, బి పరమేశ్వర రావు ప్రధాన కార్యదర్శి గానూ, ఎస్ దుర్గ కిషోర్ కోశాధికారి గానూ ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు. ఎం శ్రీమన్నారాయణ వందన సమర్పణ తో సమావేశం ముగిసినది.

## ఇంటికో క్రీడాకారున్ని తయారు చేస్తాం

### రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం

**ఇండియన్ బ్యాంక్ జోనల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీబ్**




**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** ఇంటికో క్రీడాకారుని తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నగరంలోని జెకేసి కళాశాలలో ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని శనివారం ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి చెందిన శ్రీ చరణి ప్రపంచ మహిళా క్రికెట్ టోర్నీలో విజేతగా నిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో శ్రీ చరణ్ ని అభినందించి ప్రభుత్వం తరఫున రూ.2.5 కోట్లు, గ్రూప్-1 ఉద్యోగం కల్పించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మైదానాల అభివృద్ధి, క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోనూ క్రీడా మైదానాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఇండియన్ బ్యాంకు యాజమాన్యాన్ని ఎమ్మెల్యే నసీర్ అభినందించారు. కార్యక్రమంలో అమరావతి జోనల్ మేనేజర్ గౌరీ శంకర్, ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ అమరావతి జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ కె కృష్ణమోహన్, మన్యం శివనాగుమల్లేశ్వరరావు (మల్లీ బాబు), ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, పివి కృష్ణారావు, చైర్మన్ రాధా కృష్ణ, కొల్లి అనిల్ కుమార్, అమరావతి జోన్ జాయింట్ జనరల్ సెక్రెటరీ కె రామకృష్ణ నల్లపురెడ్డి, ప్రభు కిషోర్, శివకృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎంపీటీసీ ముంతాజ్ జన్మదిన వేడుకలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** టిడిపి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు షేక్ ముంతాజ్ పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేకును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముంతాజ్ కు తినిపించారు. లేడీ డైనమిక్ లీడర్ ముంతాజ్ అని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా రాత్రి అయినా పగలైనా తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసే నాయకురాలు ముంతాజ్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకొని పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తుందని పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పైన వైద్య శిబిరం : డాక్టర్ ఆర్ శ్రీనివాస్



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని కొండమోడు వీరమ్మ కాలనీ నందు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన మరియు ఆరోగ్యం పైన అవగాహన సదస్సు, వైద్య శిబిరము నిర్వహించారు. తుఫానుల వలన వర్షాలు పడుతున్నాయి కాబట్టి కాచి వడపోసిన నీటిని తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరిచరు, దోమ కాటు వలన వచ్చే వ్యాధులు ఒకటి మలేరియా, రెండు ఫైలేరియా, మూడు చికెన్ కన్య, 4 డెంగ్యూ, 5 సైన్సా మొదలగు వ్యాధులు వస్తాయని వాటి నివారణ తెలియపరచి, కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దినచర్య, రుతు చర్య యొక్క ప్రాధాన్యత తెలియపరిచి, వాత రోగాలకు దీర్ఘకాలిక వ్యాధులకు, తరుణ వ్యాధులకు, చర్మవ్యాధులకు, సీజనల్ వ్యాధులకు మరియు వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆయుష్ మందులను అందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, సుగుణమ్మ, పార్వతి పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## కుష్టు రోగులకు మందులు దుప్పట్లు పంపిణీ : డైరెక్టర్ వంగర హేమచంద్




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మోరంపూడి గ్రామంలో గల గ్రేట నాల్టీస్. రోగులకు పిఓడిలో భాగంగా మందులు, దుప్పట్లను, సంస్థ డైరెక్టర్ వంగర హేమచంద్, కరస్పాండెంట్ వంగర ఉదయార్క్ లు పంపిణీ చేశారు. ప్రతినెల పిఓడి లో భాగంగా ప్రతినెల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అమరావతి సర్జికల్స్ ఆధ్వర్యంలో. కుష్టు రోగులకు దుప్పట్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.శివకుమార్, జి.రవి, వెంకటేశ్వర్లు, చందు పద్మావతి, జగన్నాథమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్




**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** స్థానిక్ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈ చాంప్స్ విభాగంలో స్టూడెంట్ లెడ్ కాన్సిరెన్స్ ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చేసిన ఏజీఎమ్ వి.జానకి రామిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులరో దాగియున్న సృజనాత్మకతను వెలికి తీయుటకు దోహద డతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాప కేతర నిబ్బంది, పాఠ శాల యొక్క అర్ ఐ హూస్సిన్. ఈ చాంప్స్ కోఆర్డినేటర్ గౌసియా, స్కూల్ ప్రిన్సి పాల్ గండికోట అనంత కోడేశ్వ రరావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరమ్మ పాల్గోన్నారు. అర్ డి హెడ్ వాణి సూట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఇన్వెస్టిగేషన్ నైతికత పెంపొందుతుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు యోగా, కరాడేలయి కార నిర్వహించారు.

# అందుల క్రికెట్ వరల్డ్ ఛాంపియన్ అజయ్ కుమార్ రెడ్డి కి సత్కారం

-పట్టణంలో  ఉత్సాహం గా సాగిన ర్యాలీ
-సత్కరించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ప్రపంచ నంబర్ వన్ ఆల్‌రౌండర్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డిని సత్కరించే కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. లూథరన్ అంధుల ఉన్నత పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయం నుంచి లూథరన్ అంధుల ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ ఎంతో ఉత్సాహం గా సాగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ర్యాలీ లో పాల్గొన్నారు. భారతదేశానికి అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌లను మూడుసార్లు (2012, 2017 టీ20 వరల్డ్ కప్‌లుబీ 2018 ఓడీఐ వరల్డ్ కప్) అందించి, 2023లో అర్జున అవార్డు అందుకున్న అజయ్‌ను సత్కరించారు. 2002లో ఈ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం పూర్తి చేసిన అజయ్, అక్కడే క్రికెట్ ప్రతిభను ఆవిష్కరించుకుని జాతీయ స్థాయికి ఎదిగారు. బీ2 కేటగిరీ (పాక్షిక దృష్టి లోపం)లో ఆడుతూ 2016 నుంచి కెప్టెన్‌గా భారత్‌ను విజయాల బాట పట్టించారు. 21 అంతర్జాతీయ టోర్నీల్లో ఆడి 16 మ్యాన్ ఆఫ్ ద సిరీస్, 15 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు, 213 వికెట్లు సాధించిన ఘనత అజయ్‌కుమార్ రెడ్డి కి దక్కుతుంది. సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మన పల్నాడు ముద్దుబిడ్డ అజయ్ కుమార్ రెడ్డి అంధుల క్రికెట్ చరిత్రలో సువర్ణ అధ్యాయం సృష్టించారు. ఆయన విజయాలు దివ్యాంగులకు స్ఫూర్తి. ఈ సత్కారం ఆయన సేవలకు చిరస్థాయిగా నిలుస్తుంది" అని కొనియాడారు. లూథరన్ అంధుల ఉన్నత పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయు లు, విద్యార్థులు అజయ్‌ను ఘనంగా అభినందించారు. అజయ్ మాట్లాడుతూ "నా విద్యాభ్యాసానికి ఆలవాలమైన ఈ పాఠశాల, నరసరావుపేట ప్రజలు నాకు ఎప్పటికీ మరచిపోలేని బలం. అర్జున అవార్డు, ప్రపంచ కప్‌లు అందరి సహకా రంతోనే సాధ్యమయ్యాయి" అని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక ఉమ్మడి కూటమి ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారు లు పాల్గొని అజయ్‌ను అభినందించారు. అంధుల క్రికెట్‌ను ప్రోత్సహించాలని, దివ్యాంగులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని సూచించారు.

# న్యాయ రంగంలో విప్లవత్మక మార్పులు

- టెక్నాలజీతో పాటు నైతికత అత్యవసరం
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్
- "ఏఐ యుగంలో న్యాయసహాయం – అంతర్జాతీయ సదస్సు" ఘనంగా ప్రారంభం




సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** "న్యాయ, పరిపాలనా వ్యవస్థలు ప్రజల అంచనాలకు తగిన విధంగా పని చేయాలంటే టెక్నాలజీతో పాటు నైతికత, మానవత్వం కూడా అంతే అవసరం," అని జస్టిస్ చలమేశ్వర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా ఆధ్వర్యంలో, న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన ప్రో బోనో లీగల్ సర్వీసెస్ సహకారంతో "కృత్రిమ మేధస్సు మరియు సాంకేతిక యుగంలో న్యాయ సహాయం, న్యాయం అందుబాటులోకి తేవడం" అనే అంశంపై ఒక రోజు అంతర్జాతీయ సదస్సు శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ , ముందుగా యూనివర్సిటీలోని ఎన్‌టీఆర్ లైబ్రరీలో తన పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెక్షన్‌ను ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఏఐ, టెక్నాలజీ న్యాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నప్పటికీ, అవి ఎప్పటికీ న్యాయవాదులు లేదా న్యాయమూర్తుల స్థానాన్ని భర్తీ చేయలేవని స్పష్టం చేశారు. ఏఐ వ్యవస్థలు పరిశోధన, డ్రాఫ్టింగ్, పరిపాలనలో సహకరించినా, న్యాయ సారం మాత్రం మానవ ఆలోచన, విశ్లేషణ, దయ, నైతిక తీర్పులోనే ఉంటుందని వివరించారు. "న్యాయం అంటే కేవలం చట్టపరమైన అర్థమే కాదు.... అది మానవ మనసు, దయ, సమానత్వం, బాధ్యతల సమ్మేళనం," అని ఆయన వ్యాఖ్యానించారు. పేదవర్గాలకు న్యాయసహాయం చేరేలా అవగాహన కార్యక్రమాలు, సులభ న్యాయసేవలు, డిజిటల్ సదుపాయాలు విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు. ఏఐ, ఆన్‌లైన్ వివాద పరిష్కార వేదికలు న్యాయప్రవేశాన్ని విస్తరించగలవని, కానీ టెక్నాలజీ మానవ తీర్పుకు సహాయకంగా ఉండాలి గానీ, దానిని స్థానంలోకి రాకూడదని స్పష్టం చేశారు. 2050 నాటికి బయోటెక్నాలజీ, కృత్రిమ మేధస్సు రంగాల్లో ఊహించలేని అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. "టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, మానవ మనసు, న్యాయం, దయ – ఇవే సమాజాన్ని నిలబెడతాయి," అని అన్నారు.

టెక్నాలజీ శక్తివంతమైన సాధనం : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గా ప్రసాద్ రావు టెక్నాలజీ శక్తివంతమైన సాధనం – కానీ దాని విలువ మానవ సేవలోనే ఉంది" అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గా ప్రసాద్ రావు అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన దుర్గా ప్రసాద్ రావు మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థ వేగంగా డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ–కోర్ట్స్, పేపర్ ఫ్రీ కోర్ట్స్ వంటి పథకాలు న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయని పేర్కొన్నారు. సీబీఐ ఏఐ ఆధారంగా సాక్ష్యాల పరిశీలన జరపడం దర్యాప్తు నాణ్యతను పెంచుతోందని చెప్పారు. లాన్ నెట్‌వర్కింగ్, ఆన్‌లైన్ కేసు ట్రాకింగ్ సిస్టమ్, ప్రజలకు అందుబాటులో ఉన్న వెబ్ పోర్టల్స్ పారదర్శకతను పెంచుతున్నాయని వివరించారు. "ఏఐ, డిజిటల్ సాధనాలు కేవలం సంస్థల సమర్థతకే కాకుండా, ప్రజల శక్తివంతతకు, సమాన న్యాయం సాధనానికి దోహదపడాలి," అని అన్నారు. "టెక్నాలజీ ఒక శక్తివంతమైన సాధనం కానీ, దాని అసలు విలువ మానవ సేవలోనే ఉంది," అని వ్యాఖ్యానించారు. టెక్నాలజీతో న్యాయసేవ అందుబాటులోకి – కానీ నైతికతతో సమతుల్యం అవసరం – డాక్టర్ లావు రత్తయ్య కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ, ఏఐ ఇప్పుడు కేవలం సాంకేతిక రంగాలకే పరిమితం కాలేదని, అది న్యాయం అందించే విధానాన్నీ ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. డిజిటల్ లీగల్ అసిస్టెంట్లు, ఆన్‌లైన్ వివాద పరిష్కార వేదికలు, ఆటోమేటెడ్ డాక్యుమెంటేషన్ వంటి ఏఐ సాధనాలు సాధారణ ప్రజలకు న్యాయ సహాయాన్ని మరింత సులభతరం, చౌకగా, పారదర్శకంగా చేస్తాయని తెలిపారు. అయితే, టెక్నాలజీని చట్ట వ్యవస్థ అనుసంధానించేటప్పుడు నైతిక విలువలు, మానవ బాధ్యతలు, డేటా భద్రత వంటి అంశాలను కచ్చితంగా పరిగణించాలి అని హెచ్చరించారు. "ఏఐ మరియు చట్టం కలిసి పనిచేస్తే ప్రజాస్వామ్యాన్ని బలపరచగలవు, న్యాయాన్ని ప్రజల హక్కుగా నిలబెట్టగలవు," అని అన్నారు. న్యాయం అంటే మానవత్వం, టెక్నాలజీ దానికి సహాయక సాధనం మాత్రమే–వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ మాట్లాడుతూ, ఏఐ, నూతన సాంకేతికతలు జీవనంలోని ప్రతి రంగాన్నీ ప్రభావితం చేస్తున్నప్పటికీ, న్యాయవ్యవస్థలో అవి మానవ తీర్పును పూర్తిగా భర్తీ చేయలేవని అన్నారు. "న్యాయ సారాంశం మానవత్వం, దయ, నైతిక బాధ్యతలలోనే ఉంది. కృత్రిమ మేధస్సు మానవ మేధస్సును బలపరచాలి, దానిని నీరుగార్చకూడదు," అని ఆయన అన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్సిటీ డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు గౌడ సంఘ కార్తీక వనసమరాధన

## - పలువురు ఎమ్మెల్యేల రాక



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో (రేపు) ఆదివారం ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం మామిడి తోటలో మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం కార్తిక వన సమారాధన మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వన సమారాధన ఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఇప్పటంలోని మామిడి తోటలో ఈనెల 9వ తేదీ ఆదివారం జరిగే వన సమారాధనకు సంబంధించిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ పలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ వన సమారాధనకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాజ్యసభ ఎంపీ పాక సత్యనారాయణ, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకోళ్ల నారాయణ,వారి తమ్ముడు కొనకళ్ల పుల్లయ్య, పెడన శాసనసభ ఎమ్మెల్యే కాగితపు కృష్ణ ప్రసాద్ హాజరవుతారని అన్నారు. రేపు జరిగే వన సమారాధనకు మంగళగిరి నియోజకవర్గము నుండి గౌడ సంఘం కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బ్రౌచర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లోలచ్చి తులసీదాస్, తాతా కోటయ్య, జెముడు గాని మహేంద్ర, రామచంద్రరావు, మాన్యం నాగేశ్వరరావు, మాన్యం సుబ్బారావు, లచ్చి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాగ్ షెడ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## -పలు నిర్మాణం పనులను పరిశీలించిన కమిషనర్



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం పొన్నూరు రోడ్ లో ఏర్పాటు చేస్తున్న కేంద్ర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ పొన్నూరు రోడ్ లో నిర్మాణంలో ఉన్న డాగ్ షెడ్, అరండల్ పేట, అశోక్ నగర్, విద్యా నగర్, శారదా కాలనీ, శ్రీనగర్, రాజీవ్ గాంధి నగర్, యాదవుల బజార్, తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత పొన్నూరు రోడ్ లో నిర్మాణంలో ఉన్న వీధి కుక్కల కుటుంబ నియంత్రణ కేంద్రం పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ కేంద్ర నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలన్నారు. ఇప్పటికే కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్ కి అనుమతులు మంజూరు చేసినందున, సిసి ఫ్లోర్ కి కూడా ప్రతిపాదనలు సిద్దం చేసి అనుమతులు తీసుకోవాలన్నారు. ఎస్ఈ ప్రత్యేక శ్రద్ధతో కేంద్ర నిర్మాణ పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులను తనిఖీ చేసి, ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతూ, నూతన డ్రైన్ల నిర్మాణ సమయంలో విద్యుత్ స్తంభాలు షిఫ్ట్ చేసిన అనంతరమే పనులు ప్రారంభించాలన్నారు. నిర్మాణ పనుల అనంతరం తప్పనిసరిగా సంబందిత కాంట్రాక్టరే నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి అభివృద్ధి పనిని నేరుగా తామే తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాల మేరకు ఉన్న వాటికే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని, కనుక ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే రాజీవ్ గాంధీ నగర్లో నూతనంగా నిర్మాణం చేసిన రోడ్లపై కూడా ర్యాంప్ లు, కార్ షెడ్ ల కోసం ఆక్రమణలు చేయడం గమనించి, తక్షణం వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శారదా కాలనీలోని రిజర్వాయర్ పరిసరాల్లో పిచ్చి మొక్కలు తొలగించి, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుధ్య పనులను పరిశీలించి, వ్యర్థాలను తడి, పొడి, ఇతర వ్యర్థాలను వేరుగా కాకుండా మిక్స్ గా సేకరణ చేయవద్దని, జిందాల్ కి తరలించే ట్రిప్ ల్లో బయో వ్యర్థాలను గుర్తించామని, అటువంటి ట్రాక్టర్ల పై నిఘా పెట్టి గుర్తించి, భాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంహెచ్‌ఓని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, డిఈఈలు రమేష్, సతీష్ కుమార్, కళ్యాణరావు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శనివారం గుర్తించారు. స్థానికులు జెండా చెట్టు వద్ద వ్యక్తి మృతి చెంది పాడుతుండడం గమనించి త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుడు వివరాలు తెలియరాలేదని పోలీసులకు చెప్పారు. మృతుడి వివరాలు తెలిసిన వారు త్రీ టౌన్ పోలీసులను సంప్రదించా లని సీఐ సాంబశివరావు తెలిపారు.

# యాదవుల కార్తీక వన సమారాధన పోస్టర్ ఆవిష్కరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవం ఈ నెల 16వ తేదీ ఆదివారం మంగళగిరి బైపాస్ రోడ్డులో గల హ్యాపీ రిసార్ట్స్ లో వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా మహోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం మంగళగిరి బైపాస్‌లోని వైటీఆర్ ట్రస్ట్ ఆవరణలో యాదవ సంఘ నాయకులు ఆవిష్కరించారు.యాదవ సంఘ నాయకులు మాట్లాడుతూ, కార్యక్రమం ఉదయం 8 గంటలకు గోపూజతో ప్రారంభమై, అనంతరం వందమంది దంపతులతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి, భరతనాట్యం వంటి నృత్య ప్రదర్శనలు,పిల్లలు,పెద్దల కోసం ఆటల–పాటల పోటీలు నిర్వహించనున్నామని వివరించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు భోజన విందు అనంతరం ప్రముఖ యాంకర్ ఆధ్వర్యంలో పాటల–డాన్స్ పోటీలు జరుగుతాయని, విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుండి యాదవ కుల పెద్దలు, ప్రముఖులు హాజరై ఆశీర్వచనాలు అందజేయనున్నారని, సాయంత్రం సహకరించిన దాతలతో పాటు పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుల్లిమిల్లి రామకృష్ణ, తోట పార్థసారథి, ఎర్రకుల తులసీరామ్,తోట శివరాం, కుర్ర శ్రీనివాసరావు, దానబోయిన శివశంకరరావు, పేరుబోయిన వెంకటేశ్వరరావు, రుద్రు శ్రీనివాసరావు, తోట సాంబశివరావు, చింకా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన కుక్కమూడి ప్రసాదరావు

**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ కుక్కమూడి ప్రసాద్ రావును పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎంపిక చేసి ఆర్డర్ కాపీ అందజేశారు చేశారు. ఈ సందర్భంగా శనివారం మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డిని వెల్దుర్తి లోని క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కుక్కమూడి ప్రసాదరావును అభినందించి ఎస్సీ ఎస్టీలకు మంచి సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆయన అన్నారు. అలాగే కుక్కమూడి ప్రసాదరావు మాట్లాడుతూ ఈ పదవి నాకు రావడానికి కృషిచేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి,పల్నాడు జిల్లా కలెక్టర్,పల్నాడు జిల్లా డిఆర్ఓ కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని, ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, గత 18 సంవత్సరములుగా ఎస్సీ ఎస్టీ సమస్యలపై సమాజంలో పనిచేసిన అనుభవ ఉందని ఈ పదవి నాపై మరింత బాధ్యతను పెంచిందని నాకు ఇచ్చిన ఈ పదవికి నా వంతు న్యాయం చేస్తానని, ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల శక్తి వంచన లేకుండా పనిచేస్తూ వారి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజ బోయిన మల్లేశ్వరి మధు యాదవ్ లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. వారు ప్రసాదరావును అభినందించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ



ముటుకూరు ఎస్సీ నాయకులు,మాచర్ల యోహాను,మాచర్ల చిన ఆంధ్రయ్య (బూత్ ఇంచార్జ్), కుక్కమూడీ మరియదాసు, ముటుకూరు జడ్పీ హైస్కూల్ చైర్మన్,మాచర్ల ఇశ్రాయేలు,కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి ప్రదీప్ కుమార్, కుక్కమూడి మనోజ్ కుమార్, మాచర్ల లూకయ్య, ప్రజా సంఘాల నాయకులు,శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, రజక వృత్తిదారుల సంఘం డివి జన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య, నుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నకరికల్లు మండలంలో ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు

**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లులో అకస్మికంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎం. జగ్గారావు పురుగుమందుల మరియు ఎరువుల దుకాణాల తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా సోర్స్ ఆఫ్ సప్లై, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్ ఐ ఎఫ్ ఎం ఎస్ మిషన్ స్టాక్ రిపోర్టులను తనిఖీ చేయడం జరిగింది. డీలర్లు రైతులకు అమ్ముతున్నటువంటి పురుగుమందుల నాణ్యత విషయంలో ఎటువంటి అనుమానాలు ఉన్న పురుగు మందుల డబ్బాలపై లేదా పురుగుమందుల ప్యాకెట్ల పై ఉన్నటువంటి క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయాలని లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలనే రైతులకు తెలియజేయడం జరిగింది. డీలర్లు పురుగుమందుల కానీ,ఎరువుల గాని ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ వద్ద నుండి మాత్రమే కొనుగోలు చేయాలని లేనియెడల సంబంధిత దుకాణాదారులపై పురుగుమందుల చట్టం1968 మరియు ఎఫ్ సి ఓ 1985 చట్ట ప్రకారం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవటమే కాకుండా వారి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. దేవదాసు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





### రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా హైమారావు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా హైమారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎం.వి.సుబ్బారావు నరసరావు పేట రూరల్ సి ఐ గా బదిలీ పై వెళ్లారు. హైమారావు నరసరావుపేట రూరల్ సర్కిల్ నుండి సత్తెనపల్లి కి బదిలీపై వచ్చారు. సాధారణ బదిలీలలో భాగంగా వచ్చి విధుల్లోచేరిన హైమారావుకు ఎస్సై లు, సిబ్బంది సాదర స్వాగతం పలికారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణలు వ్యతిరేకిద్దాం

### సంతకాల సేకరణ కార్యక్రమంలో సమన్వయకర్త సుధీర్ భార్గవరెడ్డి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పేద వర్గాలకు వైద్యాన్ని వైద్య విద్యను దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరిస్తుందని వాటిని అడ్డుకునేందుకే కోటి సంతకాల కార్యక్రమాన్ని వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నందిగామ లో కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు వారి తల్లి తండ్రులు పెద్ద ఎత్తున ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను సంతకాల ద్వారా తెలియజేసినారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ గంగవరపు అనూష, రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి చిలకా జైపాల్, ఎంపీటీసీ రెంటపాళ్ళ అక్కేశ్వరరావు, షేక్ జలీల్, మస్తాన్రావు, అంచుల మీరయ్య,షేక్ రసూల్, తిరుమల రావు, అరవింద్, వేల్పుల శ్రీదేవి, అంజి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యమే భవిష్యత్ జీవన విధానం..!

### - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** ప్రకృతి సేద్యమే భవిష్యత్ జీవన విధానమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. శనివా రం మాచర్ల మండలంలో పర్యటించిన ఆయన.. పెద్ద అనుపు గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి సహజ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ సహజ సిద్ధంగా తయారు చేస్తున్న కషాయా లను, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సిద్ధం చేసిన ఎరువులను స్వయం గా పరిశీలించి, వాటి వాడే పద్ధతులను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల మూసదోరణి యాజమా న్య పద్ధతులు నుంచి ప్రకృతి వ్యవసాయం వైపు మరలినప్పుడు వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని సూచించారు. రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయం తో పండించే ఉత్పత్తులకే ప్రపంచ విఫణిలో మంచి డిమాండ్ ఉంటుందని జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళి, తహశీల్దార్ కిరణ్ కుమార్, మాచర్ల రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఉన్నతికి సంక్షేమమే ఊతం..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** మత్స్యకారుల ఉన్నతికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలో పెద్ద అనుపు వద్ద ఉన్న కృష్ణా జలాల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 6.20 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, గురజాల ఆర్డీవో మురళీ, మత్స్యశాఖ డీ.ఎఫ్.వో సంజీవ్ రావు విడిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. వైసీపీ హయంలో మత్స్యకార సంక్షేమాన్ని గాలికొదిలేసి, దాదాపు 11 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో వేట నిషేదం సమయంలో అందిస్తున్న రూ. 10 వేల సాయాన్ని రూ. 20 వేలకు పెంచి, కూటమి ప్రభుత్వం అందిస్తోందని చెప్పుకొచ్చారు. అలానే హై ఫ్రీక్వెన్సీ సెట్లు, జీపీఎస్, గిల్‌సెట్లు, ఫిష్ ఫైండర్స్, వలలు, తెప్పలు, ఐస్‌బాక్స్‌లు, ద్విచక్ర వాహనాలు, లగేజీ వాహనాలను 90శాతం రాయితీపై అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎస్సై అశోక్, మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాసరావు, పిల్లి వెంకట్రావు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు అప్పలరాజు, సభ్యులు దేవుడు, నర్సింహులు, సింహాద్రి, భూలోక్, టీడీపీ మండల అధ్యక్షుడు వీరాస్వామి యాదర్, నాయకులు శేర్రెడ్డి గోపిరెడ్డి, కోటయ్య, వెంకటేశ్వర్లు, వీరస్వామి, స్వామీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ

(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116